జన వెలుగు
సత్యం.. సమాజం.. | తెలుగు దినపత్రిక.

### మతోన్మాది సాజిద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి:

## విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ డిమాండ్



**మక్తల్, ఆగస్టు 25 (జనవెలుగు):** జగదీశ్వర్ రెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సాజిద్‌పై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ నేత పగుడాకుల బాలస్వామి, బజరంగ్ దళ్ నారాయణపేట జిల్లా కో-కన్వీనర్ భీమేష్ డిమాండ్ చేశారు.వారి ప్రకారం, పచ్చని కుటుంబాన్ని నాశనం చేసిన ఈ ఘటనలో నిందితుడికి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. అలాగే అత్యంత ప్రమాదకర రసాయనాలను ఉపయోగించి జగదీశ్వర్ రెడ్డిని హత్య చేశారని పేర్కొన్నారు. మతం మారకపోతే తమ ఒక్కగానొక్క కుమారుడిని ఉగ్రవాదులకు అప్పగిస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడని, దంపతుల మధ్య విభేదాలు సృష్టించి కుటుంబాన్ని తీవ్ర మానసిక వేదనకు గురి చేశాడని ఆరోపించారు.ఈ సందర్భంగా సౌజన్య కుటుంబం అనుభవించిన బాధ వర్ణనాతీతమని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేయాలని వారు కోరారు. కేసును వేగంగా దర్యాప్తు చేసి, నిందితుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పారిశుధ్యం, తాగునీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండాలి





**మక్తల్, ఆగస్టు 25,జన వెలుగు, దిన పత్రిక :** రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు స్థానిక మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డులో.. వార్డు కౌన్సిలర్ అల్కురి పావని ఆధ్వర్యంలో పారిశుద్ధంతో పాటు తాగునీటి పైప్ లైన్ మరమ్మత్తులు మరియు నీటి సరఫరా పై అధికారులు మరియు స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అల్కూరి పావని మాట్లాడుతూ వార్డు పరిధిలో ఎలాంటి చెత్తచెదారం లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ పారిశుద్ధ్యనికి పెద్ద పీట వేయాలని సిబ్బంది కి సూచించారు. తాగునీటి సరఫరా కోసం ప్రతి ఇంటికి మంచినీటి చేరే విధంగా నూతన పైప్ లైన్ పనులు పూర్తి చేశామని, ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తెలియజేయాలని సూచించారు. మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని, మంత్రి సూచనల మేరకు వార్డులో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు చేపట్టినట్లు వివరించారు. వార్డులో మున్సిపల్ నిధుల నుండి పారిశుద్ధశీ ఉ వాటర్ పైప్ లీకేజీలను పనులను మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, మున్సిపల్ కమిషనర్ రాజయ్య, మున్సిపల్ ఏఈ నాగ శివ గార్ల ప్రత్యేక చొరవతో వార్డులోని సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలపడం జరిగింది.కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ శాలెం, మున్సిపల్ వార్డ్ సిబ్బంది విష్ణు,సత్యం గౌడ్, రాజశేఖర్ , రహీం , ప్రవీణ్ కుమార్ ,కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో బూట్లు, బ్యాగుల పంపిణీ కార్యక్రమం



**చింతపల్లి,ఆగస్టు 25,జన వెలుగు తెలుగు దినపత్రిక :** చింతపల్లి ప్రభుత్వ జూనియఆర్ డాక్టర్ అలుక జయేంద్ర రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈరోజు ప్రభుత్వం చేపట్టిన ఉచిత బూట్లు మరియు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి. ధన రాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవలను ఉపయోగించుకుని తమ లక్ష్యాలను సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధన్ రాజు, అధ్యాపకులు కిరణ్ కుమార్, రామస్వామి , వాసు, ప్రభాకర్ రెడ్డి, అంజయ్య, లావణ్య, శివకుమార్, ఉమా శేఖర్, రమేష్ మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి



**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 25 జన వెలుగు న్యూస్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎలగందుల నరసింహులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలగందుల నరసింహులు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్ని బాబు,ఎఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి లు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలు ప్రభుత్వం అందించే రేషన్ సౌకర్యాలను మరింత సులభంగా పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తారని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బొల్లారపు కృష్ణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, గుర్రపు రాములు,బండారి బాల్రెడ్డి,నంది కిషన్, మిరియాలు కార్ చందు , వంగ శ్రీకాంత్ రెడ్డి, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, మద్దుల శ్రీపాల్ రెడ్డి,పద్మా రెడ్డి,బిపేట రాజ్ కుమార్,వడ్నాల వెంకటేష్ వార్డు సభ్యులు,రేషన్ డీలర్లు కిషన్,బాబా,సుంకరి రాజయ్య గ్రామపంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అక్రమ మద్యం తయారీపై దాడులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ఆగస్టు 25 జన వెలుగు న్యూస్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ టి ఎఫ్ హైదరాబాద్,ఎస్ ఎచ్ ఒ ఎల్లారెడ్డిపేట,డిటిఎఫ్ సిరిసిల్ల, సిరిసిల్ల ఎక్సైజ్ సిబ్బంది సంయుక్తంగా ఎల్లారెడ్డిపేట మండల పరిధిలోని పలు తండాల్లో అక్రమ మద్యం తయారీ, నిల్వలపై దాడులు నిర్వహించారు. గోవింద్రావుపేట తండా, ఖమ్మంపేట తండా, బక్కిరెడ్డితండా, లైన్ తండా, నిమ్మపల్లి తండా తదితర ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో అక్రమ మద్యం తయారీకి ఉపయోగిస్తున్న ముడిసరుకు, పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడుల్లో మొత్తం 8 కేసులు నమోదు చేసి, ఆరుగురుని అదుపులోకి తీసుకున్నారు. సుమారు 16 లీటర్ల అక్రమ మద్యం,100 కిలోల మహువా పువ్వులు,500 లీటర్లకు పైగా బెల్లం పులియబెట్టిన మిశ్రమం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. అక్రమంగా మద్యం తయారు చేసి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే ఎక్సైజ్ శాఖకు తెలియజేయాలని అధికారులు ప్రజలను కోరారు.

## కోరుట్లపేటలో వన మహోత్సవ కార్యక్రమం
## మొక్కలు నాటిన సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గం



**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 25 జన వెలుగు న్యూస్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేటలో గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మేడిపల్లి జ్యోతి దేవానందం, ఉప సర్పంచ్ గూడ నారాయణ రెడ్డి, పాలక వర్గ సభ్యులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.మన గ్రామం పచ్చదనం లో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకంలో పూర్తి బాధ్యత తీసుకొని ఆకుపచ్చ కోరుట్లపేట గా మార్చాలని వారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడిపల్లి జ్యోతి దేవానందం, ఉపసర్పంచ్ గూడ నారాయణరెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ దగాపై సెప్టెంబర్ 2 నుంచి బీఆర్ఎస్ నిరసనలు
## చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**మక్తల్, ఆగస్టు 25 జనవెలుగు దినపత్రిక:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ సెప్టెంబర్ 2 నుంచి 7 వరకు మక్తల్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం మక్తల్‌లోని తన నివాసంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో జరిగిన ప్రజావ్యతిరేక విధానాలు, నెరవేరని హామీలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వారం రోజుల పాటు వివిధ రూపాల్లో ఆందోళనలు చేపడతామని తెలిపారు. రైతు బీమా, రైతు బంధు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని, రైతులకు విద్యుత్, యూరియా సరఫరాలో కూడా నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు.మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, విద్యార్థులకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారులకు పెన్షన్ వంటి హామీలను ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీకి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జ్‌ను ఖండిస్తూ యూత్ కాంగ్రెస్ ధర్నా

### అమిత్ షాను క్యాబినెట్ నుంచి తొలగించాలని డిమాండ్




**భూపాలపల్లి ఆగస్టు 25 జన వెలుగు దినపత్రిక :** తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెక్కిడి శివ చరణ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్, పెల్లెట్ గన్నులతో కాల్పులు జరిపిన ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే క్యాబినెట్ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కేంద్రంలో ధర్నా నిర్వహించారు. అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం సిగ్గుచేటని విమర్శించారు. మోదీ, అమిత్ షా విద్యార్థులను ఎదుర్కొనే ధైర్యం లేక ఇలాంటి చిల్లర ప్రయత్నాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో మతం, ప్రాంతం, పదవులపై ఉన్న శ్రద్ధ విద్యార్థులపై లేదని అన్నారు.మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజలను విభజించి పాలించడం తప్ప బీజేపీ చేస్తున్న అభివృద్ధి ఎక్కడుందో చెప్పాలని డిమాండ్ చేశారు. అనేక విద్యారంగ సంస్థల సమస్యలను పక్కన పెడుతూ కేవలం మతం ముసుగులో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం కేవలం లీకేజీ ప్యాకేజీ మీద తప్ప విద్యార్థుల భవిష్యత్తుపై శ్రద్ధ చూపడం లేదని అన్నారు. విద్యార్థులపై అక్రమ కేసులు పెడుతున్న కేంద్ర ప్రభుత్వానికి త్వరలో అతి పెద్ద తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మోదీ ప్రభుత్వానికి దమ్ముంటే ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్య, వైద్యం, వ్యవసాయం జరగాల్సిన చర్చను పూర్తిగా మతం, కులం, ప్రాంతం అనే చీడపురుగులను ప్రజల గుండెల్లో నింపుతూ నిత్యం అల్లర్లు సృష్టిస్తూ ఆ మతాల మంటల్లో బీజేపీ ప్రభుత్వం రాజకీయ చలికాల్చుకుంటోందని అన్నారు.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే క్యాబినెట్ నుంచి తొలగించకపోతే భవిష్యత్తులో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి కూడా యూత్ కాంగ్రెస్ సిద్ధమవుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు నమునూరి రజినీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శులు చుంచుల మహేష్, వైనాల యశ్వంత్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు బడితల ప్రసాద్, ఉమ్మడి రేగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోయిల క్రాంతి, అల్లకొండ కుమార్ వెంకటేశ్, జిల్లా నాయకులు జంగిటి శ్రీకాంత్, కీర్తి రాజు, బెంబడి సురేష్, దుర్గం అంజి, నాయకులు బొమ్మ కిరణ్, పున్నం ప్రవీణ్, కంచు శ్రీకాంత్, ముస్కే నాగరాజు, మహేష్, బోయిని మధుకర్, గట్టు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి: సీపీఎం



**మేడ్చల్, ఆగస్టు 25 (జనవెలుగు):** ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టపరచాలని, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న ఉదయం 10:30 గంటలకు ప్రగతినగర్‌లోని పుచ్చలపల్లి లీలా సుందరయ్య ఫంక్షన్ హాల్‌లో జిల్లా విద్యా సదస్సు నిర్వహిస్తున్నట్లు సీపీఎం మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్ తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తూ ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్నాయని, విద్యపై తగిన బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదని ఆయన విమర్శించారు. ఉచిత, నాణ్యమైన విద్య అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, ఫీజుల దోపిడీని అరికట్టేందుకు సమగ్ర ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.జిల్లా విద్యా సదస్సులో బడ్జెట్ స్కూళ్లు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా చర్చించనున్నట్లు తెలిపారు. ప్రజలు, విద్యావేత్తలు, తల్లిదండ్రుల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని నరేష్ కోరారు.

## ఘనంగా వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ పర్యటన



**మక్తల్, ఆగస్టు 25 (జనవెలుగు):** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా వి-108ఏ రీజియన్ చైర్మన్ ప్రతిభ సంకల్ప కేసీజీఎఫ్ శ్రీకర్ నాగసావిత్రి మాగనూరు మండలంలో అధికారిక పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మపల్లి ప్రాథమిక పాఠశాలలో రూ.6,800 వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించి, విద్యార్థులకు రేన్‌కోట్లు పంపిణీ చేశారు. అలాగే రీజియన్ సెక్రటరీ నీలకాంత్ రెండు చెస్ బోర్డులను పాఠశాలకు అందజేశారు.అనంతరం వడ్వాట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సిల్వర్ మెడల్స్, మెమెంటోలు అందజేయడంతో పాటు 7వ తరగతి విద్యార్థులకు జ్యామెట్రీ బాక్సులు, 6వ తరగతి విద్యార్థులకు పెన్సిళ్లు, రబ్బర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగసావిత్రి మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు కుల, మతాలకు అతీతంగా కొనసాగుతున్నాయని, విద్యార్థులు, నిరుపేదలకు అవసరమైన సహాయం అందిస్తూనే ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ, కార్యదర్శి కొత్త ఆంజనేయులు, కోశాధికారి తాళంపల్లి పవన్‌కుమార్, సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 41వ నేత్రదాన పక్షోత్సవాలు
### నేత్రదానం చేయండి- చిరంజీవులు కండి.అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి.




**భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 25 జన వెలుగు దినపత్రిక :** మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి ఎల్. విజయలక్ష్మి అన్నారు. 41వ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా అంధత్వ నివారణ కార్యక్రమ అధికారి డాక్టర్ దేవేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ శ్రీమతి ఎల్. విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేత్రదానం ఒక కుటుంబ సాంప్రదాయంగా మారాలని ఆకాంక్షించారు. నర్సింగ్ విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నేత్రదానంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరత్నం మాట్లాడుతూ, నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా జనరల్ ఆసుపత్రిలో కంటి వైద్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నేత్రదానంపై కూడా అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ.. మరణానంతరం కళ్లను కాల్చివేయకుండా నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగు నింపవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకొని, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సందీప్, డాక్టర్ రాహుల్, ఆప్తాలమిక్ అధికారి బూరుగు రవికుమార్, సత్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీదేవి, హెచ్ఈఓ మురళీధర్ రెడ్డి, జమాలుద్దీన్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని అడిషనల్ కలెక్టర్ శ్రీమతి ఎల్. విజయలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. నేత్రదానం ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తూ ర్యాలీ కొనసాగింది.

## భూసేకరణ పరిహారం చెల్లింపులు వేగవంతం చేయాలి
## : మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి




**భూపాలపల్లి, ఆగస్టు 25 (జనవెలుగు):** సాగునీటి ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, అర్హులైన భూ యజమానులను గుర్తించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిహారం చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ ఏడాది భూసేకరణ పరిహారం కోసం రూ.6 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ప్రతి కేసుకు టోకెన్ నంబర్ జారీ చేసి పారదర్శకంగా చెల్లింపులు నిర్వహించాలని, భూసేకరణ, పునరావాసం, అటవీ అనుమతులకు సంబంధించిన పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న మధుసూదన చారి



**భూపాలపల్లి, ఆగస్టు 25 జన వెలుగు దినపత్రిక:** భూపాలపల్లి పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీకి చెందిన సంకటి రవి మామగారు అనారోగ్యంతో హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన చారి మంగళవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన వైద్యులను అడిగి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మధుసూదన చారి ఆకాంక్షించారు.

## గృహ నిర్మాణ సంస్థ ఏఈ ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఉద్యోగులు



**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 25 జన వెలుగు న్యూస్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ సంస్థ ఏఈ జక్కని చైతన్య ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పరిషత్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ సంస్థలో పట్టుదలతో పనిచేసిన చైతన్య బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు, ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ అగ్రవాల్ చేతుల మీదుగా అందుకున్న శుభ సందర్భంగా ఎంపీడీవో సత్తయ్య, మండల పరిషత్ ఉద్యోగులు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు ఆధ్వర్యంలో సర్పంచుల ఫోరం మండలం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య,ఎఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి,గుర్రాల రాజిరెడ్డి,ద్యాగం లక్ష్మి నారాయణ లు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు గ్రహీత చైతన్య కు శాలువాలు కప్పి అభినందించారు.

## మొక్కలు నాటడం అందరి బాధ్యత



**కోయిలకొండ,25,ఆగస్టు జన వెలుగు దినపత్రిక :** ప్రతి ఒక్కరూ తన వంతుగా మొక్కలు నాటాలని, వాటి సంరక్షణ బాధ్యతను అందరూ స్వీకరించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు 'ఇంటింటా చెట్టు-ప్రగతికి మెట్టు' అంటూ బిగ్గరగా నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.?అనంతరం స్థానిక వివేకానంద చౌరస్తాలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి భారీ మానవహారం చేపట్టారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగ్య నాయక్, విజయభాస్కర్ రెడ్డి, ప్రభాకర్, సుమన్ మహారాజ్, మచందర్ తదితరులు పాల్గొన్నారు.

## బంధనకల్ గ్రామానికి రెగ్యులర్ ఏ ఈ ఓ ను నియమించాలి.



**రాజన్న సిరిసిల్ల జిల్లా ఆగస్టు 25 జన వెలుగు న్యూస్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామానికి రెగ్యులర్ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ )ని వెంటనే నియమించాలని కోరుతూ డి ఏ ఓ కి కి, ఆత్మ కమిటీ చైర్మన్ లకు వినతిపత్రం అందించిన రైతు నాయకుడు కస్తూరి కార్తీక్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రెగ్యులర్ ఏఈఓ లేకపోవడంతో రైతులు వ్యవసాయ శాఖకు సంబంధించిన పనుల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.రైతులకు ఎరువులు, విత్తనాలు, పంటల వివరాలు, ప్రభుత్వ పథకాలు తదితర సేవలు సకాలంలో అందేలా బంధనకల్ గ్రామానికి రెగ్యులర్ ఏఈఓ ను నియమించాలని అధికారులను కోరారు.రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని అధికారులు వెంటనే స్పందించి రెగ్యులర్ ఏఈఓ ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకుడు కస్తూరి కార్తీక్ రెడ్డి,ఆత్మ కమిటీ మెంబెర్ తుపాకుల శ్రీనివాస్ గౌడ్, బంధనకల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

